వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 114 మంగళవారం | 31 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

## 2కె రన్‌లో పాల్గొన్న సీపీ

జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా పరుగు



2లో

# కారులో కలవరం

**కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడంపై గుబులు**

**భావోద్వేగాలు రెచ్చగొట్టేలా ప్రచారం**

**కరెంట్, దళితబంధు, రైతుబంధు, ధరణి బంద్ అంటూ హెచ్చరికలు**

**హస్తం పార్టీవి హత్యా రాజకీయాలంటూ దుమారం లేపే యత్నం**

రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్ది ప్రచారం వేడెక్కుతోంది. అధికారంకోసం పోటాపోటీ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. గెలుపు తమదంటే తమదన్న రీతిలో సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను కాంగ్రెస్ భయం వెంటాడుతోంది. కర్నాటకలో ఆ పార్టీ విజయం కూడా బీఆర్ఎస్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన ప్రచారాలన్నీ కాంగ్రెస్ టార్గెట్‌గానే సాగాయి. గత ఎన్నికలకు భిన్నంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తోపాటు ఇతర నేతలు సైతం అవకాశం లభించినపుడల్లా కాంగ్రెస్ పార్టీని తూర్పార పడుతున్నారు. అందులో భాగంగానే కర్నాటకలో ఎన్నికల హామీలు అమలు కావడం లేదన్న వాదనను తెరపైకి తేవడం, అక్కడినుంచి కొందరు రైతులను రప్పించి ఇక్కడ ధర్నాలు, ఆందోళనలు చేయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీని అప్రతిష్ఠపాలు చేసేలా కుట్రలు చేస్తున్నారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి






వివరాలు 2లో..

## పశ్చిమలో బీజేపీదే గెలుపు

కేంద్ర నిధులతోనే మహానగరం అభివృద్ధి

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ



2లో



7లో..

## వర్ధన్నపేటలో మార్పే లక్ష్యం..

విశ్రాంత ఐపీఎస్ అధికారి అభయ హస్తం

అందరి ఆత్మీయుడు కేఆర్ నాగరాజు

ప్రచారంలో దూసుకెళ్తున్న నేత

## అందుబాటులో ఉంటా..

అన్ని సమస్యలు పరిష్కరిస్తా..

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మడంలేదు

బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు

ఖిలావరంగల్, తూర్పు కోటలో ఇంటింటి ప్రచారం



8లో

# కారులో కలవరం



**కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడంపై గుబులు**

**భావోద్వేగాలు రెచ్చగొట్టేలా ప్రచారం**

**కరెంట్, దళితబంధు, రైతుబంధు, ధరణి బంద్ అంటూ హెచ్చరికలు**

**హస్తం పార్టీవి హత్యా రాజకీయాలంటూ దుమారం లేపే యత్నం**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్ట్రంలో రాజకీయాలు వేడెక్కాయి. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. గెలుపు తమదంటే తమదన్న రీతిలో సవాళ్లు విసురుతున్నాయి. బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ తమ ప్రత్యర్థి అని చెబుతోంది. అయితే గడిచిన రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 'సెంటిమెంట్'ను ప్రచారాస్త్రంగా మలుచుకొని లబ్ధిపొందింది. బీఆర్ఎస్ గత రెండు ఎన్నికల్లోనూ సెంటిమెంట్ ను ఆయుధంగా ప్రయోగించి, విజయఢంకా మోగించింది. 2014లో తెలంగాణ సెంటిమెంట్ ఆ పార్టీకి బాగా కలిసొచ్చింది. ఇక 2018లో కాంగ్రెస్, టీడీపీ పొత్తుతో మళ్లీ ఆంధ్రోళ్ల పెత్తనం వస్తుందంటూ సీఎం కేసీఆర్ ప్రజల్లో సెంటిమెంట్‌ను రగిలించారు. చంద్రబాబు బొడ్లో కత్తిపెట్టుకుని తిరుగుతున్నాడంటూ ప్రచారం చేసింది. ఆదమరిస్తే మళ్లీ ఆంధ్రలో కలుపుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. అది కూడా బాగానే పనిచేసింది. ఫలితంగా భారీ మెజారిటీతో బీఆర్ఎస్ రెండో సారి అధికారంలోకి వచ్చింది. తాజా ఎన్నికల్లో సరికొత్త ఎత్తుగడను అనుసరిస్తోంది. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ప్రసంగాలు ఆ కోవలోనే ఉంటున్నాయి. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాకపోతే ఆగమైపోతామన్న భావనను ప్రజల్లో కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్‌కు అధికారమిస్తే గోస పడతామన్న ఆందోళనను ప్రజల్లో కలిగిస్తున్నారు. కరెంటు ఉండదని, రైతుబంధు, దళితబంధు లాంటివి బంద్ అవుతాయని, ధరణి రద్దవుతుందని పదేపదే ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోతే రాష్ట్రం సర్వనాశనం తప్పదని, కరెంట్ కష్టాలు, ట్రాన్స్‌ఫార్మర్ల కాలుడు పునరావృతం అవుతాయంటూ హెచ్చరిస్తున్నారు. జనం కష్టాలు రెట్టింపవుతాయని బెదరిస్తున్నారు. సీఎం కేసీఆర్ సైతం బహిరంగ సభల్లో ఇలాంటి భావోద్వేగ ప్రసంగాలే ఎక్కువగా చేస్తున్నారు.




## అసంతృప్తులపై వల్లమాలిన ప్రేమ..

కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తులపై బీఆర్ఎస్ వల్లమాలిన ప్రేమ చూపుతోంది. వారికేదో అన్యాయం జరిగినట్లు గొంతు ఎత్తుకుంటుంది. టిక్కెట్ రాని వారిని వెంటనే లాక్కునే యత్నంలో రంగంలోకి దిగుతున్నారు. పొన్నాల లక్ష్మయ్య, నాగం జనార్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలు ఈ కోవలేకే వస్తారు. వీరి రాకతో కాంగ్రెస్ ఖేల్ ఖతం అన్నట్లుగా మాట్లాడుతున్నారు. అయితే ఇక్కడికి వచ్చే వారంతా తాము ధృతరాష్ట్ర కౌగిలిలోకి చేరామని త్వరలోనే తెలుసుకుంటారంటూ కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు.

## తడాఖా చూపిస్తాం..

కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తిదాడి అంశం కూడా ఇప్పుడు భావోద్వేగ ప్రసంగాలకు వేదికవుతోంది. సీఎం కేసీఆర్ ఇప్పటికే ఈ అంశంపై భావోద్వేగ ప్రసంగం చేశారు. మాకు తిక్కరేగితే తడాఖా చూపిస్తాం అంటూ హెచ్చరించారు. కాంగ్రెస్ చేసిన ఈ దాడిని ఓటుతో తిప్పికొట్టాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా.. తమ పాలనలో రాష్ట్రంలో ఏనాడూ కరువు, కర్ఫ్యూ లేవంటూ ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే ఆగమవుతారంటూ హెచ్చరిస్తున్నారు. మేనిఫెస్టోలో లేని హామీల కంటే ఇతర అంశాలపైనే దృష్టి సారిస్తున్నారు.

## దూకుడుగా కాంగ్రెస్..

అధికార బీఆర్ ఎస్ పార్టీకి దీటుగా కాంగ్రెస్ ప్రచారం సాగిస్తోంది. బీఆర్ఎస్‌కు కౌంటర్‌గా తమ ఆరు గ్యారెంటీలతోపాటు ఇతర అంశాలనే ప్రచారం చేస్తోంది. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అవినీతికి హద్దుండదని, రాష్ట్రం మొత్తాన్ని కేసీఆర్ కుటుంబమే దోచేస్తుందని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ వైఖరిని కూడా కాంగ్రెస్ తన ప్రచారాస్త్రంగా వాడుకుంటోంది. కేసీఆర్ ఎవరికీ అందుబాటులో ఉండరని, తాను కలవాలనుకుంటే తప్ప.. ఇతరులెవ్వరికీ ఆయన అపాయింట్‌మెంట్ దొరకదంటూ ప్రచారం ఉధృతం చేసింది. ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి మరోసారి అధికారం చేజిక్కించుకునేందుకు వస్తున్నారని, లేకుంటే అస్సలు కనిపించరంటూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. దీన్ని కూడా విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ మళ్లీ గెలిస్తే.. తెలంగాణకు ఎక్కువ హాని జరుగుతుందని, ప్రజలపై అప్పుల భారం పడుతుందన్న భావనను ఓటర్లలో కలిగేలా ప్రచారం చేస్తోంది. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కాకపోవడం, పేపర్ లీకేజీల వంటి అంశాలను కాంగ్రెస్ తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది.

## క్రౌడ్ ఫండింగ్ వైపు కాంగ్రెస్ చూపు..

పదేళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నిధుల కొరతతో ఇబ్బంది పడుతోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలతోపాటు సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నిధుల సవిరీకరణకు త్వరలో 'క్రౌడ్ ఫండింగ్'కు వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఏడీఆర్ గణాంకాల ప్రకారం కాంగ్రెస్ వద్ద రూ.805.68 కోట్ల నిధులుంటే బీజేపీ వద్ద రూ 6,046.81 కోట్లు ఉన్నాయి. హస్తం పార్టీకి అందుతున్న విరాళాలు తగ్గుముఖం పట్టాయి. బీజేపీకి అందిన కార్పొరేట్ విరాళాల మొత్తం ఇతర అన్ని జాతీయ పార్టీలకు అందిన విరాళాల కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత క్రౌడ్‌ఫండింగ్ ప్రచారం ప్రారంభించనున్నట్లు పార్టీ సీనియర్ నేతలు ప్రకటిస్తున్నారు.

## సైడైపోయిన బీజేపీ..

తెలంగాణలో అధికారమే లక్ష్యంగా అడుగులు వేసిన బీజేపీ ఇప్పుడు సైడైపోయింది. ఎప్పుడేం జరుగుతోందో అంతుచిక్కని పరిస్థితి ఆ పార్టీలో నెలకొంది. బీజేపీ కూడా నిన్నమొన్నటి దాకా ప్రధాని మోదీ ఫొటో చూపి ఎన్నికల ప్రచారం చేసింది. ఇప్పుడది పెద్దగా వర్కవుట్ కాదన్న విషయాన్ని గ్రహించింది. తెలంగాణలో ఎక్కువగా ఉన్న బీసీ సామాజికవర్గాన్ని టార్గెట్‌గా చేసుకుంటోంది. తాము అధికారంలోకి వస్తే బీసీ నేతనే సీఎం చేస్తామంటూ సరికొత్త పల్లవిని అందుకుంది. ఎన్నికల బరిలోకి సీనియర్ లీడర్లతోపాటు, ఎంపీలను రంగంలోకి దించుతున్నారు. అయితే ఈ సారి బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా తలపడుతున్న డటంతో.. ఓటమి భయంతోనే బీజేపీకి చెందిన సీనియర్లు పోటీకి దూరంగా ఉంటున్నారంటూ ఆ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా.. పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పోటీ నుంచి తప్పుకోవడంపై ఊహాగానాలు పెరిగిపోయాయి.

# పశ్చిమలో బీజేపీదే గెలుపు

**కేంద్ర నిధులతోనే మహానగరం అభివృద్ధి**

**బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి రావు పద్మ అన్నారు. మంగళవారం ఉదయం నియోజకవర్గంలోని భద్రకాళీ బండ్ వద్ద వాకర్స్‌ను కలిసి బీజేపీకి పట్టం కట్టాలంటూ కోరారు. అదే విధంగా 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల కిషన్ అధ్వర్యంలో డివిజన్ పరిధిలో, 8వ డివిజన్ కార్పొరేటర్ అధ్వర్యంలో డివిజన్ పరిధిలో ప్రజలను కలిసి బీజేపీకి మద్దతు పలకాలని కోరారు. కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం 30వ డివిజన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. వరంగల్ మహానగరానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారీగా నిధులు విడుదల చేశారని, ఆ నిధులతోనే నగరంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇక్కడ ఉన్నటువంటి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజలకు చేసిందేమీలేదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయ్యారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఏనాడూ ప్రజల కోసం పనిచేయలేదని విమర్శించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పి, బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి మురళీధర్‌గౌడ్ హాజరు కాగా బీజేపీ రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, కొండి జితేందర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, జిల్లా ఉపాధ్యక్షులు గంద్రతి శ్రీనివాస్, కార్యదర్శి బైరీ శ్రావణ్, మోర్చాల అధ్యక్షులు విజయలక్ష్మి, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 2కె రన్‌లో పాల్గొన్న సీపీ

**జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా పరుగు**

**వరంగల్ వాయిస్, క్రైం :** జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్ ను వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి అశోక జంక్షన్, పోలీస్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ పరుగులో స్థానిక విద్యార్థులు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ దేశంలోని సంస్థానాలన్నీ ఒక తాటిపై తీసుకువచ్చి సంపూర్ణ భారతదేశంగా మార్చడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలకంగా నిలిచారని కొనియాడారు. వారి ఆశయాలకు తగినట్లుగా దేశ ప్రజలు కుల, మతాలకు అతీతంగా ఉంటూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. తోటి వారితో స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలిగితే శాంతిభద్రతల సమస్యలు తలెత్తవన్నారు. ఈ పరుగులో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. అనంతరం జాతీయ ఐక్యతను కాపాడుతామని అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి మురళీధర్, రవీందర్, అబ్దుల్ బారి, అదనపు డీసీపీలు సంజీవ్ సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది, రామప్ప కోచింగ్ సెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# చలి వాగు ఆయకట్టు కాలువ గండిని పూడ్చాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** చలి వాగు ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు కాలువకు పడిన గండిని నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే మరమ్మత్తు చేసి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి ఆయకట్టు కాల్వకు పడిన గండిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయకట్టు కాలువకు గండిపడి 10రోజులు కావస్తున్న ఇప్పటివరకు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం, రైతు పక్షపాతి అని చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కనీసం అధికారులతో సమీక్ష చేయకపోవడం దురదృష్టకరమన్నారు. చలి వాగు ప్రాజెక్టు కింద సుమారుగా 4వేల ఎకరాల ఆయకట్టు ఉందని, ప్రస్తుతం ఉన్న వరి పంట పొట్ట దశలో ఉండి నీరు అధిక మొత్తంలో తీసుకుంటుందని, ప్రస్తుతం పంటకు నీరు అందించకుంటే రైతులకు తీవ్ర పంటనష్టం కలుగుతుందని సంబంధిత అధికారులు వెంటనే పూడ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. గత కాంగ్రెస్ హయాంలోనే చలి వాగు ప్రాజెక్ట్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో 10సంవత్సరాలు కావస్తున్న కనీసం కాలువల మరమ్మత్తు చేయకపోవడం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. మిషన్ కాకతీయతో రాష్ట్రంలోని చెరువులన్నింటిని బాగు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు చలివాగు ప్రాజెక్టుపై నిర్లక్ష్య వైఖరికి కారణమేంట్ రైతులకు చెప్పాలన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన గండ్ర వెంకటరమణారెడ్డి తన పదవి కాలంలో చలి వాగు ప్రాజెక్టు అభివృద్ధిపై నిర్లక్ష్య వైఖరి వహించి ఆయకట్టు రైతుల ఓట్ల కోసం ఎలక్షన్ల ముందు ప్రాజెక్టు ఆధునీకరణ పేరుతో శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష జరిపి వెంటనే కాల్వకు పడిన గండిని పూడ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తడుక కుమారస్వామి, ఏరుకొండ శంకర్, లక్ష్మి నారాయణ, పల్లెబోయిన శ్రీనివాస్, ప్రభాకర్, అశోక్, గుండె ప్రవీణ్, మామిడి ప్రవీణ్, దౌపతి సమ్మిరెడ్డి, రైతులు పాల్గొన్నారు

## ఓటును అమ్మబోకు.. బానిసగా మారబోకు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని గోవిందపురం గ్రామంలో మంగళవారం ఓటు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవిందపూర్ గ్రామ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటును అమ్ముకోకు.. బానిసగా మారబోకు అవేర్నెస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మోగ్గం సుమన్, డీవైఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి మంద సురేష్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326ద్వారా ఓటు హక్కు కల్పించిందన్నారు. కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా ఈ రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కరెన్సీ నోటు, మద్యం బాటిళ్లకు, బిర్యానీ ప్యాకెట్లకు అమ్ముకోకూడదని హితవు పలికారు. నియోజకవర్గంలో నికార్సైన వ్యక్తిని ప్రజలు ఎంచుకోవాలని యువకులకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వివిధ పార్టీలు కరెన్సీ నోట్లతో మభ్యపెడుతూ ప్రజల నుంచి ఓట్లు దండుకుంటారని, ఈ విషయాన్ని పసిగట్టి నిజాయితీగా నచ్చిన వ్యక్తికి ప్రజా సంక్షేమ కోసం పాటుపడే వ్యక్తికి ఓటు వేయాలని కరపత్రాల ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పౌరులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీకి ఘన నివాళి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతిని శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు. ముఖ్యంగా దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వ భూములను పంచిపెట్టిన గొప్ప ధీశాలి, పేద ప్రజల కోసం బ్యాంకులను జాతీయం చేసి వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి అని ఆమె సేవలను కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన వీరవనిత ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తడుక కుమారస్వామి, రఫీ, మారపల్లి రాజేందర్, కట్టయ్య, రాజు, మార్కండేయ, రాజయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రానికి చెందిన తాళ్ల మల్లయ్య మరణించగా మంగళవారం నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు తాళ్ల మల్లయ్య పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిన్నెర మణి, తాళ్ల రమేష్, తాళ్ల పున్నం చందర్ పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలో ఉన్న 11కల్లుగీత కార్మికుల సొసైటీల ఆధ్వర్యంలో మంగళవారం శాయంపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద కల్లుగీత కార్మికులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాయంపేట మండల కల్లుగీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా పెరుమాండ్ల చేరాలు గౌడ్, అధ్యక్షుడిగా తడుక కుమారస్వామి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బండి రాములు గౌడ్, న్యాతి గోవర్ధన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీధర్ గౌడ్, సహాయ కార్యదర్శి గట్టు రమేష్ గౌడ్, తాటికొండ శ్రీకాంత్ గౌడ్, బొడిగ కొమురయ్య గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి, ముక్కెర మొగిలి గౌడ్, తడుక శ్రీనివాస్ గౌడ్, కూనూరు రాజు గౌడ్, సలహాదారులుగా బొనగాని రాజేష్ గౌడ్, మాచర్ల బాలకిషన్ గౌడ్, కోశాధికారి బండి చేరాలు గౌడ్, వలుగుల రమేష్ గౌడ్, తడుక సదానందం గౌడ్లతో పాటు 11మంది సభ్యులతో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కల్లుగీత కార్మిక సంగం మండల అధ్యక్షుడు తనను అధ్యక్షుడిగా ఎంపిక చేసిన మండలంలోని అన్ని సంఘాల సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



**వరంగల్ వాయిస్, మామునూర్ :** నాలుగో బెటాలియన్ ఆవరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సిబ్బంది చేత రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలోని 562 సంస్థానాలను ఏకం చేసి “యూనియన్ ఆఫ్ ఇండియా”గా మార్చడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఎంతో ఉందని ఆయన కృషి, కష్టం ఫలితంగానే ఇప్పుడు మనం చూస్తున్న ఆధునిక భారతదేశ మ్యాప్ సాధ్యమైందన్నారు. “దేశం గర్వించే పని చేద్దాం.. దేశానికి గర్వకారణంగా నిలుద్దాం” అని కమాండెంట్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు జయరాం, రాంబాబు, డాక్టర్ విజయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రమేష్, శోభన్, వెంకటేశ్వర్లు, దయాశీల, రాజ్ కుమార్, అశోక్ అధికారులు,సిబ్బంది, మినిస్ట్రీయల్ స్టాఫ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా

### పరకాల పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను

**వరంగల్ వాయిస్, పరకాల :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో హ్యాట్రిక్ సాధించడం పక్కా అని బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను మంగళవారం పరకాల పట్టణంలోని 41, 44, 45, 38 బూత్ కమిటీల సన్నాహక సమావేశం పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, సానుభూతిపరులతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మడికొండ శ్రీను మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఆశించిన విధంగా రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశారని, మరోమారు ప్రజలను ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్కే ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలపారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలు, చేసిన అభివృద్ధే పరకాలలో చల్లా ధర్మారెడ్డి గెలుపునకు విజయసోపానాలని అన్నారు. పట్టణ దళిత బంధు కన్వీనర్ సోదా రామకృష్ణ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని బూత్ కమిటీ సభ్యులు, నాయకులు ఇంటింటికీ తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు.



కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణారెడ్డి, బండి సారంగపాణి, నిప్పాని సత్యనారాయణ, పావుశెట్టి వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీశైలం, నాయకులు జాఫర్ రిజవి, బండారి సుగుణాకర్, దుంపేటి నాగరాజు, నక్క చిరంజీవి, పోరండ్ల సత్యనారాయణ, రాచర్ల అశోక్, బాసాని దయాకర్ కౌన్సిలర్లు పాలకుర్తి గోపి, నల్లెల్ల జ్యోతి అనిల్, నాయకులు చందుపట్ల నర్సింహా రెడ్డి, వార్డు కమిటీ అధ్యక్షులు చట్ల వెంకన్న, ఉడుత సుమన్, బండి నరేష్, బొచ్చు శ్రీను, రాయబారపు అనిల్,అల్తాఫ్ పాల్గొన్నారు.

# 5న విశ్వబ్రాహ్మణ సభను విజయవంతం చేయండి

## జిల్లా అధ్యక్షుడు అలుగోజు కృష్ణమూర్తి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నవంబర్ 5న హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ లోని విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవ భవన నిర్మాణ స్థలంలో మధ్యాహ్నం 2గంటలకు జరుగనున్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన సభకు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు అలుగోజు కృష్ణమూర్తి కోరారు. మంగళవారం హనుమకొండ అలంకార్ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ వేడుకల హాల్ లో హనుమకొండ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన సభ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులు అనేక సమస్యలు ఎదుర్కొంటు నానా ఇబ్బందులకు గురవుతున్నా, పాలకులు పట్టించుకోవడం లేదని వాపోయారు. విశ్వబ్రాహ్మణ జాతీయులు ఆకలి చావులు, ఆత్మ హత్యలు చేసుకున్నా రాజకీయ పార్టీల నాయకులు కనీసం వారి కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ మహాజన సభ ద్వారా పాలక పార్టీల, ప్రతిపక్ష పార్టీల దృష్టికి సమస్యలు తీసుకురావడానికి గాను సభ నిర్వహిస్తున్నామని, విశ్వబ్రాహ్మణ జాతీయులు స్వచ్ఛందగా సభకు హాజరై మన శక్తిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించి భారీగా తరలి వచ్చే విధంగా నాయకత్వం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి మండలాల వారీగా నాయకులకు అందించారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగసోమేశ్వరా చారి, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, నాయకులు పబ్బోజు సత్యనారాయణ, మామిండ్లపల్లి సోమేశ్వరా చారి, కట్కోజ్వల సత్యనారాయణ, సిద్దోజు వీరన్న, కత్రోజు లింగాచారి, వీణవంక రాజేశ్వర్, బొల్లోజు బ్రహ్మాచారి, దుంపేటి రాజు, చిన్న రాజు, చంద్రసేన, పోన్నోజు రాజ్ కుమార్, సిరికొండ సాంబయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నాగుర్ల



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కేశిరెడ్డి గోపాల్ రెడ్డి మృతి చెందగా వారి పార్థివ దేహానికి రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అలాగే ఆవుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో పరమ పదించగా బాధిత కుటుంబాలను ఓదార్చి, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెండా రాజేష్, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, గ్రామ ఉప సర్పంచ్ నాగుర్ల ధర్మారావు, నాయకులు నాగూర్ల బాపూరావు, రమేష్, తంగేళ్ల రమణారెడ్డి, బైరెడ్డి రాజిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజాదరణ ఉందని, ప్రజల మద్దతు బీఆర్ఎస్ కే ఉందని కుడా చైర్మన్ సుందర్ యాదవ్ అన్నారు. మంగళవారం గ్రేటర్ 31వ డివిజన్ న్యూ శాయంపేటలో కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు గడపగడపకు సంక్షేమ పథకాలు తీసుకెళ్లాలని అన్నారు. గ్రేటర్ ప్రజలు ఎంతో చైతన్యవంతులని, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ఎన్నికల్లో గెలిపిస్తారన్నారు. ప్రచారంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, మాడిశెట్టి శివశంకర్, వేల్పుల మోహన్ రావు, ఆటో యూనియన్ అధ్యక్షుడు వేల్పుల సాంబమూర్తి, డివిజన్ అధ్యక్షుడు ఆలకుట్ల వెంకన్న, మాజీ డివిజన్ అధ్యక్షుడు వేల్పుల వేణుగోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండు సదానందం, జానకి రాములు, కోడం సంపత్ , భారతాలు, వెంకన్న, నాగ బోయిన బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ బరిలో కాంగ్రెస్ అసంతృప్త నేత



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కు కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ ను ప్రకటించిన మరుసటి రోజే ప్రవీణ్ రెడ్డి తన ముఖ్య అనుచరులతో సమావేశం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజవర్గంలో గత నాలుగు నెలలుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడంతో తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఆదివారం ముల్కనూర్ లోని అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి స్వగృహానికి వెళ్లిన పొన్నం ప్రభాకర్ పార్టీ టికెట్ కోసం తను ప్రయత్నం చేయకపోతే పొత్తులలో భాగంగా హుస్నాబాద్ అసెంబ్లీ స్థానం సీపీఐ పార్టీకి కేటాయించేవారని, అధిష్టానంతో జరిపిన సంప్రదింపులను, టికెట్ కేటాయింపు విషయాన్ని ప్రవీణ్ రెడ్డికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కలిసి పని చేద్దామని కోరారు. అలకలో ఉన్న అలిగిరెడ్డి విషయాన్ని తన సహచరుల వైపు మళ్లించారు. తన వర్గం ఏ నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. అయితే నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 3నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాత్రం హుస్నాబాద్ అసెంబ్లీ బరిలో కచ్చితంగా ఉంటారని సమాచారం. అయితే ఇతర రాజకీయ పార్టీలా లేక స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా.. అనే దానిపై రెండు రోజుల్లో స్పష్టత రానుంది. ప్రవీణ్ రెడ్డి తీసుకోబోయే నిర్ణయంపై హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా సర్వత్ర ఆసక్తి నెలకొని ఉంది. పలు రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఇప్పటికే అలిగిరెడ్డిని ఫోన్‌లో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది.

## ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నియోజకవర్గంలో మహబూబాద్ టౌన్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ టౌన్ ప్రెసిడెంట్ గణపురపు అంజయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని రూపురేఖలు మార్చింది. ఇందిరా గాంధీ గారే, ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలో ఒక సైనికుల్లాగా పని చేసి, మహబూబాబాద్ నియోజకవర్గంలో డాక్టర్ మురళి నాయక్ ను అత్యధిక మెజార్టీతోని గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రతి ఒక్కరు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని కోరారు. అంతే కాకుండా మంగళవారం 11, 12 వ వార్డుల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు అంజన్న గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి వీరేందర్, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ప్రసాద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా, నర్సింగ్ శ్రీనివాస్, టౌన్ వైస్ ప్రెసిడెంట్, కడారి శ్రీకాంత్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బండి ఉప్పలయ్య, టౌన్ ప్రధాన కార్యదర్శి సురేష్, పట్టణ కార్యదర్శి పిల్లి కృష్ణ, టౌన్ కార్యదర్శి సలీం, జిల్లా యూత్ నాయకుడు రాజవర్ధన్ రెడ్డి, టౌన్ కార్యదర్శి విష్ణు, యూత్ నాయకులు శ్రీకాంత్, కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన మంద ఐలయ్య



**వరంగల్ వాయిస్, దామెర :** పరకాల నియోజకవర్గం దామర మండలం పసరగొండ గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు, మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన రాజకీయ అనుభవజ్ఞులు, బీసీ సామాజిక వర్గానికి చెందిన మంద ఐలయ్య సోమవారం సాయంత్రం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసమైన కమలాపూర్ లో ఈటల రాజేందర్ ఆహ్వానం మేరకు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కౌటం ఐలయ్య కూడా చేరారు. దామెర మండలంలో బీసీ సామాజిక వర్గం మొత్తం బీజేపీతో ఉంటుందని, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరినట్లు మంద ఐలయ్య తెలిపారు. పరకాల నియోజకవర్గంలో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు తనదైన ముద్ర ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## రూ.5లక్షల నగదు స్వాధీనం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్నికోడ్ నియామవళి ప్రకారం పరిమితికి మించి నగదు రవాణాపై విశ్వసనీయ సమాచారంపై, టాస్క్ ఫోర్స్ బృందం బాలసముద్రం ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించి దామెర మండలం ల్యాదెల్లకు చెందిన సుదమల్ల సురేందర్ కారులో రూ. 5లక్షల నగదును తీసుకెళుతుండగా స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్య కోసం ఆ నగదును, కారును సుబేదారి పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూధన్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్.పవన్ కుమార్, ఎస్సై ఇ నరసింహారావు , టాస్క్ ఫోర్స్ బృందం ఉన్నారు.

## వృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం




**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్, హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, న్యూ శాయంపేట ఆవరణలో వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ ఆదేశానుసారం ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా నెలకు సరిపడా మందులు అందించటం జరుగుతుందని పాలకవర్గం తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో హనుమకొండ రెడ్ క్రాస్ డాక్టర్ టి.మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, పవన్, కేశోజు రమేష్, లక్ష్మణ్ రావు, రాధా, మొగిలి గ్రామస్తులు, వృద్ధులు పాల్గొన్నారు.

# ఎన్నికలవేళ రౌడీషీటర్ల పై ప్రత్యేక నిఘా

## ఎస్పీ కిరణ్ ఖారే ప్రభాకర్



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఎన్నికల సమయంలో చిట్యాల సర్కిల్ లోని రౌడీషీటర్ల పై ప్రత్యేకంగా ఉంటుందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే ప్రభాకర్ అన్నారు. మంగళవారం రేగొండ మండలంలో ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ చిట్యాల సర్కిల్ లోని ఐదు పోలీస్ స్టేషన్లు అయినటువంటి రేగొండ, చిట్యాల , మొగుళ్లపల్లి, ఘనపూర్, టేకుమట్ల, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి రౌడీలు కేడీలు, సస్పెక్ట్ షీట్ ఉన్నవారితో పలు కేసుల్లో సంబంధం ఉన్న పాత రౌడీలు, ఇతర అనుమానిత వ్యక్తులు సుమారు 250మందితో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సద్బుద్ధితో ఉండాలని సూచించారు. సత్ప్రవర్తనతో ఉంటే రౌడీ షీట్లను తొలగిస్తామని తెలిపారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పాత నేరస్తులపై ఫోకస్ పెట్టామని ఎలాంటి గొడవలు సృష్టించడకుండా మంచిగా ఉండాలని వారిని హెచ్చరించారు. పుట్టుకతో ఎవరూ కూడా నేరస్తులు కారని వారు పెరిగిన పరిసరాల పరిస్థితుల ప్రభావాల వలన సస్పెక్ట్, కేడీలు, రౌడీ షీటర్ లుగా మారవచ్చన్నారు. కానీ మీ మంచి ప్రవర్తన వలన తిరిగి మామూలు వ్యక్తులుగా మరే అవకాశం మీ చేతుల్లోనే ఉందని సత్ప్రవర్తన కలిగి ఉన్నట్లైతే మీపై ఉన్న హిస్టరీ షీట్లను తొలిగించడం జరుగుతుందన్నారు. అనవసర గొడవలకు పోయి ఇబ్బందులకు గురి కాకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, చిట్యాల సీఐ వేణు చందర్, రేగొండ ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి, మాధవ్ గౌడ్, చిట్యాల ఎస్ఐ రమేష్, మొగుళ్లపెల్లి ఎస్ఐ శ్రీధర్, ఘనపూర్ ఎస్సై సాంబమూర్తి, టేకుమట్ల ఎస్ఐ సుధాకర్, తదితర పోలీస్ సిబ్బందులు పాల్గొన్నారు.

# నా జీవితం ప్రజాసేవకే అంకితం

## డాక్టర్ గుండాల మదన్ కుమార్



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** నర్సంపేటలో బీఎస్పీ పార్టీ కార్యాలయంలో బుర్రి సాగర్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గుండాల మదన్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర బీఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. నర్సంపేటలో దోపిడిదారులు, కమీషన్ల కోసం కాంట్రాక్టులు చేసేవారు, వారి సొంత ప్రయోజనాల కోసం వారి వారి అభివృద్ధిని చూసుకున్నారని విమర్శించారు. ప్రజలను, అభివృద్ధిని గాలికి వదిలేసిన ఈ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వెంటనే మనం గద్దె దించాలన్నారు. బహుజనుల మందరం ఏకమయ్యే సమయం వచ్చిందని, మన రాజ్యం కోసం, మనం పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ నాయకుడు ఒంటరి రాములు, బీఎస్పీ మండల నాయకులు బస్కే అశోక్, తనువుల శ్రీకాంత్, మంచాల హరీష్, వెండి కుమార్, సౌరపు ప్రసంగి, ఈరెల్లి నగేష్, చందు నాయక్, ప్రవీణ్ ముదిరాజ్, విజయ్ నాయక్, క్రాంతి కుమార్, రాకేష్, రాజేష్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** హుజురాబాద్ శాసనసభ్యుడు ఎలక్షన్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సమక్షంలో మాజీ శాసనసభ్యుడు మొలుగూరి భిక్షపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో ఆత్మకూర్ ఎంపీటీసీ వార్డు మెంబర్ భయ్యా రమ-రాజు, యూత్ అధ్యక్షులు భయ్యా అఖిల్ మర్యాదపూర్వకంగా బీజేపీ ఆత్మకూర్ మండల నాయకులు కలిసి శాలువాతో సత్కరించి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి భయ్యా పైడి, ఆచార్య మండల సోషల్ మీడియా కన్వీనర్ బలభద్ర దినేష్, జిల్లెల్ల రజనీకాంత్ ఉన్నారు.

# రైతు రుణమాఫీ చేయని బీఆర్ఎస్‌ను గద్దె దించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బీఆర్ఎస్ ప్రభుత్వ అధినేత కేసీఆర్ గత శాసనసభ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలు పూర్తయిన, ఇంతవరకు కూడా రైతులకు రుణమాఫీ చేయక తాత్సారంచేస్తూ, రైతులను బ్యాంకులలో పంట పెట్టుబడి దొరకక, నానా అవస్థలు పడుతున్నారు. రైతులు బ్యాంకుకు వెళితే దొంగల్లాగా బ్యాంకు అధికారులు చూస్తూ, రైతులను నిరాశకు గురి చేస్తున్నారు. ఒక పక్కన పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు రాక, అదేవిధంగా లక్ష రూపాయల రుణమాఫీ ఇస్తారని నమ్మకం తోటి గత ఐదు సంవత్సరాలు ఆగిన, ఇంతవరకు దాదాపు 60శాతం మంది రైతులకు రుణమాఫీ ఇప్పుడు కూడా అమలు కాలేదన్నారు. కాబట్టి ఈ విధంగా రైతులను నమ్మించి నట్టేట ముంచిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి, తప్పక గద్దె దించాలని డిమాండ్ చేశారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ తొర్రూరు మండల సమితి సమావేశం కామ్రేడ్ ధర్మారపు ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ డబల్ బెడ్ రూముల కూడా అన్ని గ్రామాలలో ఇస్తామని చెప్పి పేదవాళ్లను మోసం చేశారని బీఆర్ఎస్ పై మండిపడ్డారు. ఒక పక్కన రోజురోజుకు ధరలు పెరుగుతూ ఉంటే ఐదు లక్షల పథకాన్ని, మూడు లక్షలకు కుదించటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఎంతో గొప్పగా చెప్పుకున్నా కాళేశ్వరం ప్రాజెక్టు, నాలుగు సంవత్సరాలకే 20వ పిల్లర్ కృంగిపోవడం దాని నిర్మాణ రాహిత్యానికి నిదర్శనంగా కనిపిస్తుందని విమర్శించారు. గత ఐదు సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలనే సంపూర్ణంగా నెరవేర్చలేని బీఆర్ఎస్ ప్రభుత్వం, మళ్లీ కొత్త హామీల పేరుతో ముందుకొస్తున్నది. మళ్లీ ప్రజలు మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చూస్తుందని, ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ మండల సహాయకార్యదర్శి బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్,ఏఐటీయూసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

# క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సిద్దిపేటలో 67వ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు క్రీడాకారులకు వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె చంద్రశేఖర్ ఆర్య, కార్యదర్శి బొలిశెట్టి కమలాకర్, కోశాధికారి పాకాల రవీందర్, తీగల శ్రీనివాస్, ఎండీ పాష, కుండే కిరణ్, కోట రజిత, హనుమకొండ పాఠశాలల స్థాయి క్రీడ సమైక్య కార్యదర్శి దురుసు నాయక్ , కుమార్, కిషన్ పాల్గొన్నారు.

# నీరుకుల్లలో యూత్ మీటింగ్



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** బీఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్షం మధుకర్ అధ్యక్షతన ఆత్మకూర్ మండలం నీరుకుల్ల గ్రామంలో మంగళవారం యూత్ సమావేశం నిర్వహించారు. చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని యువతకు ఆర్షం మధుకర్, బీఆర్ఎస్ నాయకులు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రంలో సర్పంచ్ ఆర్షం బలరాం, అధ్యక్షుడు సాంబమూర్తి, మండల యూత్ బాధ్యులు మందపల్లి మధుకర్, సతీష్, అభిషేక్, సోషల్ మీడియా కన్వీనర్ కాకాని శ్రీధర్, వెంగెటి వేణు, గ్రామ వార్డు మెంబర్లు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలన రావడం ఖాయం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని తిమ్మరాయన్ పాడు గ్రామంలో దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి జయరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ గెలవడం ఇందిరమ్మ పాలన రావడం ఖాయమని అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదంతో ప్రచారం చేయడం జరిగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోర్నెస్, నిజాం, వకీల్ పాషా, పి బాలయ్య, ఎన్ బాల జోజి, నరిశెట్టి శౌరి, కొండవీటపాపారావు, దేవ దానయ్య,ఇన్న చోరీ,డి.కిషోర్, పూతోట బాబు, అన్ను పాషా, విజయ్, మంద నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా దంపతుల సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లో బీఆర్ఎస్, బీజేపీ నుంచి కొండా మురళీధర్ రావు,కొండా సురేఖ దంపతుల సమక్షంలో హనుమకొండలోని రాంనగర్ లోని వారి నివాసంలో సుమారు 50మంది టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కర్రె వినీత్, గొల్లపల్లి శ్రవణ్, కిరణ్, మంద రాకేష్, ఇనుగాల అనిల్, అభిషేక్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 27వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ శారద, దేవసాని కీర్తి, గుండం సంజన, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి సుధాకర్, తైమూర్, జంగం ప్రభాకర్, యువజన కాంగ్రెస్ వరంగల్ తూర్పు ఉపాధ్యక్షుడు ఎర్రం కమల్, 27వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలేపక విశాల్ బాబు, కట్కూరి అన్వేష్, గుండం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ,అభివృద్ధి పథకాలే గెలిపిస్తాయి

## చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంగళవారం రోజు 6వ డివిజన్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ లో పెద్ద ఎత్తున మహిళలంతా కదిలి వినయ్ భాస్కర్ కు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎక్కడికెళ్లినా ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రజల ఆదరణ చూసి ఈ సారి 50వేల మెజారిటీతో కచ్చితంగా గెలుస్తాననే దీమాను వ్యక్తం చేశారు. గత పది ఏళ్లలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో జరిగాయని అవే గెలిపిస్తాయని అన్నారు. ఎన్నికల సమయంలో వేరే పార్టీల వాళ్లు వస్తారని, ఎన్నికలు ఉన్నా లేకున్నా మీలో ఒక కుటుంబ సభ్యుడిగా, ఒక అన్నగా, ఒక తమ్ముడిగా, ఏ సమస్య వచ్చినా మీకు అండగా ఉన్నానని ఈ సందర్భంగా తెలిపారు. కరోనా కష్ట సమయంలో మీ వాడకు, మీ గల్లికి, మీ ఇంటికి వచ్చాననే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇబ్బందుల్లో ఉన్నటువంటి వారిని హాస్పిటల్ లో కలిసి పరామర్శించి వారికి అండగా నిలిచానన్నారు. వరదలు వచ్చినప్పుడు, మీకు కష్టాలు వచ్చినా కూడా మీ కష్టసుఖాలలో పాలుపంచుకున్నానన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటింటికీ, గడపగడపకు అందేలా చూస్తున్నారని అన్నారు. అందులో భాగంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ వంటివి వచ్చినప్పుడు నేనే మీ ఇంటికి స్వయంగా వచ్చి ఇచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొంతమంది రాజకీయ నాయకులు, వలస పక్షులు ఎన్నికలు వచ్చినప్పుడే ఇక్కడికి రావడం, కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, తెలంగాణ తెచ్చిన పార్టీని, అభివృద్ధి చేసేటువంటి పార్టీని ఆదరించాలని కోరారు. ఆరో డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉస్మాన్ ఆధ్వర్యంలో 200మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ కండువా కప్పి, బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డివిజన్ ఇంచార్జ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్ మిర్యాల్ కార్ దేవేందర్ తో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి డబ్బుల సంస్కృతిని ఓడిద్దాం



**వరంగల్ వాయిస్, పరకాల :** బీసీలకు గొర్లు, బర్లు కాదు ముఖ్యమంత్రి సీటు కావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలో బీసీ ఆత్మీయ సమ్మేళనం లలిత కన్వెన్షన్ హాల్లో మంగళవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, దేవు సాంబయ్య, మంద ఐలయ్య, డాక్టర్ కాళి ప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఒక పేరు సంపాదించుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ బిడ్డ అవడం గర్వకారణమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్డి వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారని వారిపై మన బీసీ బిడ్డ బీజేపీ పార్టీ పోటీ చేస్తున్నారని మనందరి ఓటు బీసీ బిడ్డకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పరకాల గడ్డ బీసీ అడ్డ అని చాటాలని ప్రజలను కోరారు. శ్రీశ్రీ అన్నట్లు ముఖ్యమంత్రి పదవికి రిజర్వేషన్ ఎందుకు లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఓటు వేస్తే నల్గొండ రెడ్డి, ఇంకా ఏదో రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడు. కానీ బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతాడా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే కల్వకుంట్ల కుటుంబానికి ఓటు వేసినట్లు అని కేసీఆర్, కేసీఆర్ కొడుకు, తర్వాత మనుమడు ముఖ్యమంత్రి అవుతాడు కానీ మన బీసీ ముఖ్యమంత్రి చేసే దమ్ము ధైర్యం బీఆర్ఎస్ పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. నేడు పరకాలలో ఒక రెడ్డి బీసీలకు అన్యాయం చేశాడని ఇంకో రెడ్డి దగ్గర పోతున్న రాజకీయ నాయకులరా అమ్ముడుపోయే సంస్కృతిని వదిలేయాలని, మనందరం బీసీ బిడ్డని గెలిపించుకుంటే ఎవరి దగ్గర అన్యాయానికి గురికామని గుర్తు చేశారు. అగ్రవర్ణాల మాటలకు తలొగ్గి బీసీలకు అన్యాయం చేస్తామా కాపాడుకుంటామా మనందరం ఐకమత్యంతో ఉంటే మన బీసీ బిడ్డ ఇక్కడ ఎమ్మెల్యేగా, అక్కడ ముఖ్యమంత్రిగా గెలుపొందుతాడని బీసీల అందరం ఐకమత్యంగా బీసీలకు ఓటేద్దామని పిలుపునిచ్చారు.

## తెలంగాణలో పెరిగిన బీజేపీ గ్రాఫ్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి గెలుపు కోరుతూ మంగళవారం తొర్రూరు పట్టణంలో 7,8,9 వార్డుల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్బంగా బీజేపీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక బీసీని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చిన తరువాత రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు. కేసిఆర్ సర్కారు బడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నదని, వారి అభ్యున్నతికి ఏమాత్రం పనిచేయలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. తొర్రూరులో వంద పడకల ఆసుపత్రి హామీ, రిజిస్ట్రేషన్ కార్యాలయం వంటి హామీలు నీటి మూటలు అయ్యాయని తెలిపారు. పాలకుర్తి ప్రజలు విచక్షణ కలిగిన ప్రజలని, నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, సుంకరనేని కోటేశ్వర్, మంగళపల్లి యాకయ్య, బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, శేఖర్, జలగం రవి, విజయ్ కుమార్, కాగు నవీన్, గంధం రాజు, చలపతి, నూకల నవీన్, జగదీష్, సంతోష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల ప్రథమ పౌరుడు ఎంపీపీ బాదావత్ విజేందర్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తోగరు చెన్నారెడ్డి, మాజీ సైనికుడు చింత కింది వంశీ లతో పాటు 100 కుటుంబాలు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం తొగరు చెన్నారెడ్డి మాట్లాడుతూ చినిగిన బనియన్లు తొడుక్కొని తిరిగే నర్సంపేట ఎమ్మెల్యేకు రూ.100ల కోట్లు ఎలా వచ్చాయో ప్రజలు గమనించాలని అన్నారు. ఒక్కసారి అధికారంలో ఉంటేనే ఇంత అవినీతి అయితే మరోసారి అవకాశం ఇస్తే ప్రజలు తట్టుకోలేరని అన్నారు. కాబట్టి ఈ నవంబర్ 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో దొంతి మాధవరెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, నెక్కొండ బ్లాక్ ప్రధాన కార్యదర్శి యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు, సిద్ధన రమేష్ , తప్పెట రమేష్ , మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్ ,మండల కమిటీ నాయకులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసి, మాజీ ఎంపీటీసీలు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు సేఫ్టీ మోకులను అందించాలి

### బొనగాని యాదగిరి గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వడ్డేపల్లికి చెందిన భైరగోని చెన్నయ్య గౌడ్ వృత్తిలో భాగంగా తాడిచెట్టు పై నుంచి జారీ కింద పడి గాయాలు కాగా హాస్పిటల్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్ హాస్పిటల్ కు వెళ్లి చెన్నయ్య గౌడ్ ను పరామర్శించారు. రాష్ట్రంలోని గీత కార్మికులందరికి వెంటనే సేఫ్టీ మోకులను అందించి వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బాధితుడికి మెరగైన వైద్యం ఇవ్వాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ నాయకులు జనగాం శ్రీనివాస్ గౌడ్, పులి మోహన్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏరుకొండ పవన్ గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ (ఎంఎల్), న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30న ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి వరుసగా రెండుసార్లు అధికారం నెరిపి, మూడోసారి కూడా అధికారం కోసం మళ్లీ పోటీకి భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) జీవన్మరణ స్థాయిలో పోరాడుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం అధికారం సాగించిన కాంగ్రెస్ పార్టీ “ఒక్కసారి అవకాశం ఇవ్వండి” అంటూ తీవ్రస్థాయిలో పోటీకి దిగుతుంది. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారం చలాయిస్తున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సందిట్లో సడేమియా అన్నట్లు “ఈసారి మేమే అధికారంలోకి వస్తాం” అని కేంద్ర మంత్రులతో పాటు ప్రధాని తదితరులతో మిడతల దండులా రాష్ట్రం పైబడి ఎన్నికల పోరులో మత విద్వేషంతో దూకుడుగా వస్తోంది. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని గత తొమ్మిదిన్నరేళ్ల కాలపుబీఆర్ఎస్ పాలన అప్పుల పాలుజేసింది. అన్ని చోట్లా అవినీతి, లంచగొండితనం వికట్టహాసం చేస్తున్నాయి. ప్రజాస్వామిక హక్కులు మృగ్యమయ్యాయి. గడీల పాలన, దొరల పాలన ఆధునిక రూపంలో కొనసాగుతున్నది. గత రెండు దఫాలుగా అధికారం నెరుపుతూన్నప్పటికీ టిఆర్ఎస్ లేదా నేటి బిఆర్ఎస్ ప్రజలకు యిచ్చిన ప్రధానమైన వాగ్దానాలు, హామీల అమలులో ఘోరంగా వైఫల్యం చెందింది. ఈ స్థితిలో ముందుకొచ్చిన ఎన్నికలలో తెలంగాణ వనరులను, సహజ సంపదలను కాపాడుకునేందుకు ప్రధానంగా దున్నేవానికే భూమి దక్కాలని పోరాడటం తప్ప మరో మార్గం లేదని మా రెండు విప్లవ పార్టీలు-సీపీఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీలు-స్పష్టంగా ప్రకటిస్తున్నాయి. కేంద్రంలోని బిజెపి హిందూత్వ సర్కార్ మత విద్వేషాన్ని రెచ్చగొడుతున్నది. మహబూబాబాద్, జనగామ తదితర చోట్ల గెలిచిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు భూకబ్జాలకు,దందాలకు పాల్పడ్డారు. గెలిచిన కానుండి ప్రజాసమస్యలను గాలికొదిలి స్వప్రయోజనాలు,అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేసిన బీఆరెఎస్ అభ్యర్థులను ఓడించాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 3అసెంబ్లీ స్థానాల్లో, మహబూబాబాద్ -బట్టు బిన్నమ్మ, ములుగు -వజ్జ సమ్మక్క, నర్సంపేట-మొగిలి ప్రతాప్ రెడ్డిలు మాపార్టీల తరపున పోటీ చేస్తున్నారని, వారిని గెలిపించాలని ఇరు పార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పార్టీలో కష్టపడి అకాల మరణం చెందిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలో వివిధ కారణాలతో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. అధైర్య పడవద్దని మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వర్ధన్నపేటలో.. మార్పే లక్ష్యం

**విశ్రాంత ఐపీఎస్ అధికారి అభయ హస్తం**

**అందరి ఆత్మీయుడు కేఆర్ నాగరాజు**

**బడుగు, బలహీన వర్గాలే అండ**

**ప్రచారంలో దూసుకెళుతున్న కాంగ్రెస్ నేత**





**సమసమాజ నిర్మాణానికి నాలుగు వ్యవస్థలు మూల స్తంభాలు.. ఇందులోని అతిముఖ్యమైన పోలీసు వ్యవస్థలో మూడు దశాబ్దాలకుపైగా వృత్తి ధర్మానికి కట్టుబడి తన మార్క్ ను సొంతం చేసుకోవడంతోపాటు ఉత్తమ సమాజ నిర్మాణమే తన లక్ష్యమంటూ మరో మూల స్తంభమైన రాజకీయ రంగంలోకి అడుగులు వేశారు విశ్రాంత పోలీసు ఆఫీసర్ కేఆర్ నాగరాజు. వర్ధన్నపేట నియోజకవర్గం రూపు రేఖలు మార్చడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమంటూ దూసుకెళ్తున్నారు. ఏ రంగంలోనేనా తనదైన వ్యూహంతో విజయ యాత్ర కొనసాగించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. రాజకీయ రంగంలో కూడా విజయయాత్ర కొనసాగించేలా పక్కా ప్రణాళికతో నాగరాజు ఎన్నికల రణరంగంలో చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు.**



- గడ్డం కేశవమూర్తి

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు.. మార్పు కోసం ఎదురుచూస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఓటర్ల కోసం ఒక వెలుగులా నిలిచారు. ఐపీఎస్ అధికారిగా రాష్ట్రానికి సేవలందించిన ఆయన ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. బడుగు, బలహీన వర్గాల కోసం తన అభయ హస్తం అందించేందకు కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచారు. ఆయనే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. నిరుపేదలు అత్యధికంగా ఉండే వర్ధన్నపేట నియోజకవర్గంలో రాజకీయాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.

గతంలో కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న వర్ధన్నపేటలో మళ్లీ పార్టీ జెండా ఎగురవేసేందుకు అధిష్టానం వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఇక్కడ బలమైన నాయకుడిని బరిలో దింపాలనే ఉద్దేశంతో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో వర్ధన్నపేట నియోజకర్గంలో పార్టీకి పూర్వవైభవం తీసుకురావడంతో పాటు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకొంది. ఈ ప్రాంతానికి చెందిన నాగరాజు పోలీసు అధికారిగా రాష్ట్రంలో విశేష సేవలు అందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలతో తనదైన ప్రత్యేక ముద్ర వేశారు.



## పోలీసు అధికారిగా..

కేఆర్ నాగరాజు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని 1989లో ప్రారంభించారు. 1998వరకు సబ్ ఇన్‌స్పెక్టర్ గా పనిచేసిన ఆయన 1998లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. 2009లో డీఎస్పీగా ప్రమోషన్ పొంది హైదరాబాద్‌లో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ లో పనిచేశారు. లా అండ్ ఆర్డర్, విజిలెన్స్ వింగ్ డీసీపీగా వరంగల్‌లో పనిచేసిన తర్వాత సీఐడీలో ఎస్పీగా సేవలందించారు. అంచెలంచలుగా ఇండియన్ పోలీస్ సర్వీస్ స్థాయికి ఎదిగి నిజామాబాద్ లో కమిషనర్ గా పనిచేశారు. 2023 మార్చి 31న పదవీ విరమణతో ఆయన ఉద్యోగ జీవితాన్ని ముగించారు. నాగరాజు పోలీసు అధికారిగా పనిచేసిన కాలంలో అసాధారణమైన సేవలకు గాను భారత ప్రభుత్వం ఇచ్చే ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్నారు. 1979 నుంచి 1988 మధ్య జరిగిన టోర్నమెంట్లలో జాతీయ హాకీ ప్లేయర్‌గా పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తగా ..

జాతీయ హాకీ జట్టులో నాగరాజు ప్రతినిధిగా సేవలందించారు. క్రీడలపై ఉన్న మక్కువతో తన పరిధిలోని క్రీడాకారులకు ఆట వస్తువులను పంపిణీ చేయడంతో పాటు ఆర్థిక సాయం కూడా అందించారు. కేఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు పరీక్ష ఫీజులు చెల్లించడంతో పాటు పుస్తకాలు అందించారు. పరిశ్రమలు, సంస్థలతో ఉద్యోగ మేళా నిర్వహించి విద్యావంతులైన యువకులు, గ్రాడ్యుయేట్లకు ఉపాధి అవకాశాలు కల్పించారు. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు శిక్షణ ఇచ్చి స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నారు.

## కాంగ్రెస్‌లో తన ప్రయాణం ..

పోలీసు అధికారిగా రిటైర్డ్ అయిన తర్వాత తాను పుట్టిన గడ్డకు సేవ చేయాలనే లక్ష్యంతో నాగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సామాజిక సేవా కార్యక్రమాలతో నియోజకవర్గ ప్రజలతో ఉన్న అనుబంధంతో 2023 ఆగస్టులో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ తో కలిసి నడుస్తున్నారు. కాలేజీ చదివే రోజుల్లో ఎన్ ఎస్ యూఐ లో మెంబర్ గా ఉండడంతో కాంగ్రెస్ పార్టీతో మొదటి నుంచి నాగరాజుకు అనుబంధం ఉంది. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని బలోపేతం చేసేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకొని పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును నిరసిస్తూ వారికి మద్దతును అందించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ప్రశ్నిస్తూ సెల్ఫీ కార్యక్రమం చేశారు. కాంగ్రెస్ విజయ భేరి కార్యక్రమానికి 200వాహనాలతో వెళ్లి సభ విజయవంతానికి కృషి చేశారు. అలాగే వర్ధన్నపేట నియోజకర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి పలు కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ అభ్యర్థిగా నేడు గెలుపు కోసం నిత్యం ప్రజల మధ్య ఉండేందుకు పక్కా ప్రణాళికతో కేఆర్ నాగరాజు ముందుకు వెళ్తున్నారు.

## అరూరికి గట్టి పోటీ..

దాదాపు దశాబ్ద కాలంగా ఓటమి ఎరుగని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరూరి రమేష్ కు గట్టి పోటినిచ్చే నాయకుడు కేఆర్ నాగరాజు అని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. అరూరి ఏక చక్రాధిపత్యానికి బీటలు వారేలా చేసే దమ్మున్న నేత ఆయన అని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. దీంతో ఇక్కడ పోటీ అరూరి –నాగరాజు మధ్యే ఉంటుంది. గతంలో కాంగ్రెస్ కంచుకోట కావడంతో కాంగ్రెస్ క్యాడర్ బలంగా ఉండటం కేఆర్ నాగరాజుకు కలిసివచ్చే అవకాశం. ఈ నేపథ్యంలో ఆర్థిక బలం ఉన్న అరూరి రమేష్ ను తన వ్యూహంతో ఢీ కొట్టి చిత్తు చేయగల సత్తా నాగరాజుకు ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు అర్ధమవుతోంది. ఏదీఏమైనా వర్ధన్నపేట గడ్డపై హస్తం జెండా ఎగురవేయడం పక్కా అని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యకం చేస్తున్నాయి.

## ప్రచారంలో దూకుడు..

తనకే టికెట్ వస్తుందని మొదటి నుంచి ఆశాభావంతో ఉన్న కేఆర్ నాగరాజు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో ఇప్పటికే పలు మార్లు పర్యటించిఅందరికీ తాను ఉన్నాననే భరోసా కల్పిస్తున్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో పెనుమార్పులు తీసుకొస్తానని చెబుతున్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే తెలంగాణకు సంపూర్ణ న్యాయం జరుగుతుందంటున్నారు. తెలంగాణ రాష్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ జరుగుతుందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.





# అందుబాటులో ఉంటా..

**అన్ని సమస్యలు పరిష్కరిస్తా..**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ లను ప్రజలు నమ్మడంలేదు**

**బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**ఖిలావరంగల్, తూర్పు కోటలో ఇంటింటి ప్రచారం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని బీజేపీ రాష్ట్ర నాయకుడు, తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రకటించారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని మంగళవారం 37వ డివిజన్ లోని తూర్పు కోటలో నిర్వహించారు. కేంద్రం తెలంగాణకు చేసిన సహాయంతో పాటు కేసీఆర్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టారు. గడపగడపకూ తిరుగుతూ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్ లోని సుమారు 150 మంది బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల కిరణ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కందిమళ్ల మహేష్, 37వ డివిజన్ అధ్యక్షుడు గోల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి ప్రదీప్ రావు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పార్టీలో చేరిన వారిలో ఖిలా వరంగల్ తూర్పు కోట యాదవ వాడకి ప్రాంతానికి చెందిన 50 మంది యువకులు కాషాయ కండువా కప్పుకున్నారు. ముడిద రఘునాథ్, బొలుగోడు ప్రభాకర్ ఆధ్వర్యంలో సుమారు 45 మందికి ప్రదీప్ రావు పండుగ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓబీసీ డివిజన్ అధ్యక్షుడు బోలుగోడు సతీష్ ఆధ్వర్యంలో 30 మంది ముదిరాజ్ యువకులు బీజేపీలో చేరారు. వీరితోపాటు మహిళలు, వివిధ కుల సంఘాల పెద్దలకు ప్రదీప్ రావు కాషాయ కండువా కప్పారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత, ప్రజలు బీజేపీలో చేరుతున్నారన్నారు. నిరుద్యోగ సమస్య, జీవనోపాధి లేక పోవటం, నియోజక వర్గంలోని ఎన్నో సమస్యలకు గత ప్రభుత్వాలు కారణమన్నారు. అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అచ్చ విద్యాసాగర్, వన్నాల వెంకటరమణ, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, పదాధికారులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

**వరంగల్ వాయిస్, ఎంజీఎం :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు నియమితులయ్యారు. హైదరాబాదులోని కిర్లోస్కర్ ఐఎంఏ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.అశోకన్ సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ వైద్యులకు అత్యున్నతమైన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో తెలంగాణ శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. అసోసియేషన్ ప్రతిష్టకు, వైద్యుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ, రాష్ట్ర, జిల్లాల బాధ్యులు ఘనంగా శాలులు, మెమొంటోలు, పుష్పగుచ్చాలతో అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు ద్వారకానాథ్ రెడ్డి, డాక్టర్ ప్రదీప్ రెడ్డి డాక్టర్ బీఎన్.రావు, డాక్టర్ విజయరావు, డాక్టర్ రాజేందర్ కుమార్ యాదవ్, డాక్టర్ సంపత్ రావు, డాక్టర్ గట్టు శ్రీనివాసులు, డాక్టర్ సీహెచ్ జగన్మోహన్ రావు, డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు, డాక్టర్ యశ్వంత్ రావు, హరి సంధ్యారాణి, మహమ్మద్ అలీమ్, జగదీశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎంఎల్ ఎన్ రెడ్డి, ఆనంద్ బోక్రేలతోపాటు వరంగల్ నుంచి ప్రముఖ వైద్యులు డాక్టర్ అప్పాల సుధాకర్, డాక్టర్ శేషు మాధవ్, డాక్టర్ సుదీప్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్రీధర్ రాజు, డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ సంధ్య హరితో పాటు పెద్ద ఎత్తున వైద్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**

**పీఓ, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం ఎల్.బి.కళాశాలలో ప్రిసైడింగ్ (పి. ఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏ.పి.ఓ) అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజవాన్ బాషా తో కలసి కలెక్టర్ సందర్శించి శిక్షణ విధానాన్ని పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ జిలాల్లోని మూడు అసంబ్లీ నియోజకవర్గాలకు గాను 2036 సిబ్బందిని కేటాయించినట్లు వెల్లడించారు. వరంగల్ తూర్పునకు 981 పోలింగ్ సిబ్బందిని కేటాయించి మూడు రోజుల పాటు బ్యాచ్ ల వారీగా తొలి విడత శిక్షణ అందజేయడం జరుగుతున్నదని, ఎన్నికల్లో ప్రైసైడింగ్ అధికారులు, సహాయ ప్రైసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం రూపొందించిన పుస్తకాన్ని అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కు ఒక్క రోజు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులపై స్పష్టత ఉండాలన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ప్రారంభానికి ముందు అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్, చనిపోయిన వారి వివరాలు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుందన్నారు. ఓటు వేయడానికి వచ్చే ఓటరు వద్ద ఏపిక్ కార్డుతో (12) రకాల ఇతర ప్రభుత్వ గుర్తంపు పొందిన కార్డులను వినియోగించుకోవచ్చు అన్నారు. శిక్షణ పూర్తయిన తదుపరి పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు గైర్హాజరైన వారు మరుసటి రోజు తప్పక హాజరవ్వాలని లేనిచో కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రెండో సేషన్ లో వీవీ ప్యాట్ లపై ప్రాక్టికల్ గా సిబ్బందికి ఇస్తున్న శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈ ఓ రాం రెడ్డి, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, మాస్టర్ ట్రైనీ సందీప్ కుమార్, డీఎస్ ఓ వేణు గోపాల్, సూపరిండెంట్ హబీబ్, ఎన్నికల డీటీ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్లలో జాగ్రత్త వహించాలి..

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అఫిడవిట్ లో ఏ ఒక్క కాలంను ఖాళీగా ఉంచొద్దని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో నామినేషన్ల ప్రక్రియ, సువిధ ఆప్ ద్వారా ఆన్లైన్ లో అభ్యర్థి నామినేషన్ వేసిన అఫిడవిట్ వివరాలు పొందు పరచడం, పోలింగ్ కేంద్రాల వనరబులిటీ మ్యాపింగ్, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ తదితర అంశాలపై ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో వాసు చంద్ర, ఎన్నికల సెల్ సూపరిండెంట్లు విశ్వ నారాయణ, జగదీష్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఫార్మసీ కౌన్సిల్ బ్యాలెట్‌పై గందరగోళం

**మాజీ ఉపాధ్యక్షులు ఉప్పు భాస్కర్ రావు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తమకు పోస్టులో రావాల్సిన ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్స్ ఇంకా రాలేదని రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షులు, తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్టులు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఉప్పు భాస్కర్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో 54,320 మంది ఫార్మసిస్టులు ఓటు హక్కు కలిగి ఉన్నప్పటికీ పోస్టల్ బ్యాలెట్స్ రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిలో ఏదైనా కుట్ర దాగి ఉందా అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయన్నారు. అయితే ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఐపీఎస్ అధికారి దాపరి హరి చందన ను ప్రభుత్వ నియమించిందని గుర్తు చేశారు.

# నరకాసుర వధ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ప్రాచీన సంప్రదాయాలను, అరాచకాలను నేటి తరానికి తెలియ చేయటానికి నరకాసుర వద లాంటి ఉత్సవాలు ఎంతో ఉపయోగ పడుతాయని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షుడు 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో మంగళవారం నన్నపనేని నరేందర్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. నవంబర్ 11వ తారీఖున జరుగనున్న ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో నరకాసుర ఉత్సవ కమిటీ సభ్యులు కనుకుంట్ల రవి, ఆవునూరి రాంమూర్తి, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్, దూడ కొమురెల్లి, మరుపల్ల శివ, తౌటం నర్సింహులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com